క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం


విరాళాన్ని అందజేస్తున్న సీతారామయ్య

చింతకాని: మండలపరిధిలోని గాంధీనగర్ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెబోయిన సీతారామయ్య ఆదివారం రూ.1,11,116 నగదును విరాళంగా అందజేశారు. విరాళాన్ని అందజేసిన సీతారామయ్యకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి రామ్మోహన్‌రాజు, బత్తుల కొండలరావు, గుంజ కృష్ణ, కోటేశ్వరమ్మ, ఆలయ అర్చకులు జనార్ధన్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక


బాణోత్ రమేష్

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన గ్రూప్–2 పరీక్షా ఫలితాల్లో మండలంలోని బోడియా తండాకు చెందిన యువకుడు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యాడు. గ్రామానికి చెందిన బాణోత్ పిచ్చయ్య, భద్రకాళి దంపతుల కుమారుడు బాణోత్ రమేష్ నాయక్ రాష్ట్ర స్థాయిలో 1170 ర్యాంకు, ఎస్టీ క్యాటగిరీలో 51 వ ర్యాంకు సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు రమేష్‌ను అభినందించారు.

కోలాటం కర్రలు పంపిణీ

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ ఉత్సవ కమిటీ మహిళలకు కోలాటం కర్రలు వితరణగా అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రెడ్డి సంఘం, శ్రీ కృష్ణ మందిరం కమిటీ మహిళలకు కర్రలు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ జెడ్సీ బెల్లంకొండ ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ దారా శ్రీనివాసరావు, డీసీ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి నంబూరి కనకదుర్గ ప్రసాద్, దగ్గుల ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

వైరా: హరితవిప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ వర్ధంతి సందర్భంగా సీపీఎం స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు, మాజీ ఎంపీపీ బొంతు సమత, నాయకులు యనమద్దిరామకృష్ణ, పారుపల్లి కృష్ణారావు, తోట నాగేశ్వరరావు, సాంబశివరావు, పురుషోత్తం, రవి, చలపతిరావు, ప్రసాద్, సుధాకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా ఐక్యంగా ఉండాలి

తల్లాడ: ప్రైవేట్ ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజయ్య అన్నారు. తల్లాడలో ఆదివారం ఆర్‌బీ గార్డెన్‌లో వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంజయ్య మాట్లాడారు. కార్మికులకు ప్రభుత్వం ప్రమాద బీమా రూ.10 లక్షలు కల్పించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, కార్మిక మంత్రి వివేక్, ఎమ్మెల్యే రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దార్న బాలరాజు, దాసరి శ్రీనివాసరావు, ఎస్‌కె.హసీం, షరఫ్, ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, బి.కృష్ణారెడ్డి, గోపాల్‌రావు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ ర్యాలీ

ఏన్కూరు: మండల కేంద్రంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు రాంచందర్‌రావు, నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

శాకాహారం, యోగాతో ఆరోగ్యం

సత్తుపల్లిరూరల్: ప్రపంచ గుండెవ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం సత్తుపల్లి శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. శాకాహారం తీసుకోవాలని, యోగా చేయాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కన్వీనర్ చీకటి వెంకటరామారావు, రత్తయ్య, వేదవతి, జిల్లా విద్య కో ఆర్డినేటర్ తనూజ, సత్యసాయి బాలవికాస విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.12 కోట్లు.. 18 నెలలు

అయినా పూర్తికాని 2.1 కి.మీ. రహదారి

- అధికారుల పర్యవేక్షణ లేమితో జనం ఇక్కట్లు
- ఫలితంగా తరచూ ప్రమాదాలు


సైదులు స్వామి దర్గా వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత


డివైడర్ కోసం వదిలిన స్థలంలో పెరిగిన గడ్డి

వైరా: ఆ రహదారి రెండు రాష్ట్రాలను కలిపే ప్రధాన రహదారి. నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్డుపై తిరుగుతుంటాయి. ఈ మేరకు రోడ్డు విస్తరణలో భాగంగా రూ.12 కోట్ల నిధులతో 2.1 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి అధికారులు పనులు ప్రారంభించారు. సగం నిర్మాణం పూర్తయి మళ్లీ ఆ రహదారి గుంతలమయంగా మారింది. కానీ నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. వైరా క్రాస్ రోడ్డు నుండి ఇందిరమ్మ కాలనీ వరకు రోడ్డు విస్తరణ పనులు ఏడాదిన్నరగా సాగుతున్నాయి. కానీ ఇప్పటికి నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రతీరోజు ఏదో ఒక ప్రమాదం జరిగి ప్రయాణికులు క్షతగాత్రులగా మిగిలిపోతున్నారే తప్ప అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు.

ఏడాదిన్నరగా ఇదే పరిస్థితి..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 12 కోట్ల అంచనా వ్యయంతో 2.1 కి.మీ మేరా రోడ్డు నిర్మాణంతో పాటు డివైడర్, సెంట్రల్ లైటింగ్ మధ్యలో పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో, అధికారుల అలసత్వమో ఇప్పటి వరకు ఒక వైపు మాత్రమే నిర్మాణం పూర్తి చేశారు. ఈ రహదారి వైరా–మధిర, వైరా–జగ్గయ్యపేట వెళ్లేందుకు ప్రధాన రహదారి కావడంతో అటుగానే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి వరకు ఇదే రహదారి వెళ్లనుంది. కానీ నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి నిర్మాణ పనులు 6 నెలల క్రితం వరకు కూడా సాగాయి. ఇప్పుడు మాత్రం పనుల్లో ఏమాత్రం కదలిక లేదు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి మొత్తం గుంతలమయంగా తయారైంది. కనీసం ప్రమాదాలు జరిగితే పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు ఉన్నాయి.ఈ విషయమై ఆర్ అండ్‌బీ డీఈ రమేష్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అయినా రహదారి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ నిల్..

ఏడాదిన్నరగా పనులు జరుగుతున్నప్పటికీ ఆర్ అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ లేదు. వేసిన తారు లేచిపోయి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నప్పటికీ వైరా నుండి మధిర వెళ్లే కుడి వైపు ప్రాంతంలో మెటల్ మిక్స్ వేసి వదిలేశారు. మరో వైపు ఒక లేయర్ తారు పోసినప్పటికీ వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. సైదులు స్వామి దర్గా సమీపంలో కల్వర్టు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా నిర్మాణం చేపట్టకపోవడంతో అక్కడ ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. మరోవైపు డివైడర్ నిర్మాణానికి వదిలిన ఖాళీ స్థలంలో భారీ వాహనాలు దిగబడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఒక ద్విచక్రవాహనదారుడు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తుంటే రహదారి కనిపించకపోవడంతో కింద పడి పెద్ద ప్రమాదమే తప్పింది. గతంలో రోడ్డు పనులు జాప్యం జరగడంపై స్థానికులు నిరసన కూడా వ్యక్తం చేశారు.


ఇటీవల రోడ్డుపై దిగబడిన లారీ

ఇక అభ్యర్థుల ఎంపికపై దృష్టి

- పల్లెల్లో ఎన్నికల సందడి

సత్తుపల్లి: జెడ్పీటీసీ, ఎంపీపీల రిజర్వేషన్ తేలిపోవటంతో ఇక పంచాయతీల రిజర్వేషన్లపైనే రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. రిజర్వేషన్ల పరంగా అభ్యర్థుల ఎంపికపై చర్చోపచర్చలు అప్పుడే మొదలయ్యాయి. పంచాయతీ సర్పంచ్‌ల రిజర్వేషన్‌పై అధికారికంగా ప్రకటన రానప్పటికీ రిజర్వేషన్లపై కొన్ని మండలాల్లో బయటకు వచ్చాయి. ఎంపీటీసీలు, సర్పంచ్‌ల పదవుల పంపకంపై ఒక అభిప్రాయానికి వచ్చేందుకు గ్రూప్ మీటింగ్‌లు పెడుతున్నారు. రిజర్వ్ అయిన స్థానాల్లో ఉపసర్పంచ్ పదవులకు ఈ సారి గట్టిపోటీ ఉండే అవకాశం ఉంది.

అభ్యర్థుల ఎంపికపై..

స్థానిక సంస్థల్లో అభ్యర్థుల ఎంపికపై స్థానిక నాయకత్వమే చూసుకోవాలంటూ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఇప్పటికే పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికలో వారి ప్రమేయం ఏమీ ఉండదని, అందరు చర్చించుకొని గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులను నిలబెట్టాలని సూచనలు చేశారు. రిజర్వేషన్‌కు అనుగుణంగా పార్టీ అభ్యర్థులను నిలబెట్టేందుకు స్థానిక నాయకత్వం కసరత్తు ముమ్మరం చేసినట్టు సమాచారం.

బీఆర్‌ఎస్‌లో కదలిక లేదు..

గత ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఒకటి, రెండు స్థానాలు మినహా అన్ని స్థానాలు దక్కించుకున్న బీఆర్‌ఎస్ ఈ సారి కదలిక కన్పించటం లేదు. అధికార పార్టీ దూకుడుగా ముందుకెళ్తుంటే క్షేత్ర స్థాయిలో బలమైన నాయకత్వం ఉన్న బీఆర్‌ఎస్ ఆ దిశలో సమాయత్తం చేసినట్టు కన్పించటం లేదని రాజకీయ వర్గాల్లో చర్చానీయాంశమైంది. స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే సండ్ర పలుమార్లు చెప్పినప్పటికీ క్షేత్ర స్థాయిలో నాయకత్వం స్థానిక ఎన్నికలపై అంతగా పట్టించుకున్నట్టు లేదని చర్చ జరుగుతుంది.

ఈ సారి బీజేపీ కూడా..

గత పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ పరిధిలో పలు గ్రామాల్లో బీజేపీ ఓటు బ్యాంకు పెరిగినందున దానిని దృష్టిలో ఉంచుకొని ఆయా గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులను నిలబెడతామని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు స్థానిక ఎన్నికలను ఓ ఆయుధంగా వాడుకుంటామని పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

అన్ని సమస్యలు పరిష్కరిస్తాం..

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ఏన్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని బురదరాఘవాపురంలోని సీసీరోడ్డును, భద్రుతండ, గంగులనాచారం గ్రామాల్లోని నూతన పంచాయితీ భవనాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, వేముల కృష్ణప్రసాదు, స్వర్ణ నరేందర్, భూక్యా లాలు, గుగులోతు లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.

కారేపల్లి: మండలంలోని భాగ్యనగర్‌తండా నుంచి పోలంపల్లి వరకు, భజ్యాతండా నుంచి గిద్దెవారిగూడెం వరకు బీటీరోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, నాయకులు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బాణోతు రామ్మూర్తినాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, ఇమ్మడి తిరుపతిరావు, బాణోతు దేవ్లానాయక్, మేదరి టోనీవీరప్రతాప్, మాజీ ఎంపీటీసీ మాలోతు ఈశ్వరీనందరాజ్, ధరావత్ భద్రునాయక్, వెంకటేశ్వర్లు, ధారావత్ హేమలత, అజ్మీర హేమ్లానాయక్, సట్టు వీరభద్రం, మేదరి రాజా, ఆదెర్ల రాములు, భీముడు, ఈరు నాయక్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


కారేపల్లి: రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

భగత్‌సింగ్ జీవితం ఆదర్శప్రాయం

- ఎమ్మెల్యే రాగమయి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి/సత్తుపల్లిరూరల్: దేశ స్వాతంత్ర్యం కోసం అతిచిన్న వయస్సులోనే ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ జీవితం ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఆదివారం సత్తుపల్లిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణతో కలిసి భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, కృష్ణయ్య, పింగళి సామేలు, సీపీఐ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, పాలకుర్తి వీరయ్య, తడికమళ్ల యోబు, నాగభూషణం, రంజాన్‌బీ, నాగరాజు, కిషోర్ పాల్గొన్నారు.

ప్రతిష్ఠ మహోత్సవంలో పూజలు

సత్తుపల్లి మండలం రేజర్లలో శ్రీసత్తెమ్మతల్లి ఆలయంలో ధ్వజస్తంభ, శ్రీ దుర్గా నాగమల్లేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు సన్మానించారు. నాయకులు గాదె చెన్నారావు, తోట సుజలరాణి, చల్లగుళ్ల నర్సింహారావు, నారాయణవరపు శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆర్టీసీకి దసరా రద్దీ..


రద్దీగా ఉన్న బస్టాండ్

సత్తుపల్లిటౌన్: దసరా పండుగ సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ప్రయాణికుల రాకపోకలతో రద్దీ ఏర్పడింది. ఆదివారం కావటంతో దూరప్రాంతాల నుంచి వచ్చేవారితో బస్టాండ్ కిక్కిరిసిపోయింది. హైదరాబాద్ నుంచి సత్తుపల్లికి రెగ్యులర్‌గా నడిచే 25 సర్వీస్‌లతో పాటు అదనంగా ఈ నెల 27 నుంచి 1 వరకు అదనపు ఛార్జీతో నడుపుతున్నామన్నారు. బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపేందుకు డిపో మేనేజర్ సునీత, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఎంఎఫ్ సాహితి, అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఉచితంగా 'రేబిస్' టీకాలు

సత్తుపల్లిటౌన్: ప్రపంచ రేబీస్ దినోత్సవం సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెటర్నరీ ఆస్పత్రిలో పశుసంవర్ధక శాఖతో కలిసి వీధి, పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రేబీస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్, మండల పశువైద్యాధికారి శశిదీప్, కిరణ్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గోగడ రమేష్, గంధ్ర సోమిరెడ్డి, పెనుగొండ రమేష్, బోయినపల్లి రవికుమార్, సత్యనారాయణ, సిబ్బంది నాగేశ్వరరావు, విజయ్ పాల్గొన్నారు.

కల్లూరురూరల్: ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలంలోని చెన్నూరు పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం కుక్కపిల్లలకు ఉచిత రేబీస్ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మమత మాట్లాడుతూ.. పెంపుడు కుక్కపిల్లలకు టీకాలు వేయించాలన్నారు.

ఎంపీటీసీ స్థానాల్లో ఎస్సీలకు అన్యాయం

కారేపల్లి: సింగరేణి ఎంపీటీసీ స్థానాల్లో ఎస్సీలకు అన్యాయం జరిగిందని, మండల కేంద్రమైన కారేపల్లిలోని సింగరేణి–1, సింగరేణి ఎంపీటీసీ–2 ఎంపీటీసీ స్థానాలను అత్యధికంగా ఉన్న ఎస్సీలకు కేటాయించకుండా, ఓటర్లు లేని ఎస్టీలకు కేటాయించారని, మండల వ్యాప్తంగా ఎస్సీలకు రిజర్వేషన్ల పరంగా అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రాలు అందజేశారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి, ఎంపీటీసీ స్థానాలను ఎస్సీ రిజర్వ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు తలారి చంద్రప్రకాశ్, ఆదెర్ల రాములు, వెంకటేశ్వర్లు, రామారావు, మేదరి టోనీవీరప్రతాప్, రవీందర్, కొమ్ము ఉపేందర్, నాగరాజు, మేదరి రాజా, నాగరాజు, రాములు ఉన్నారు.

ఆర్థికసాయం

ఏన్కూరు: మండలపరిధిలోని రేపల్లెవాడకు చెందిన పేద విద్యార్థిని మేడి నాగేశ్వరి ఎంబీబీఎస్ సీటు సాధించగా ఆర్‌ఎంపీ వైద్యుడు కొలిశెట్టి నరేష్ రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థినికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కల్లూరురూరల్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు


మధిరలో..

మధిర: మధిర విజ్ఞాన స్కూల్ 1992–1993వ సంవత్సరం పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం భరత్ విద్యానికేతన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ట్రస్ట్ ఏర్పాటుచేసి ఆ ట్రస్టులో లక్ష రూపాయలను విరాళాలుగా సేకరించి పేద విద్యార్థులకు సాయం చేయాలని తీర్మానించారు. అప్పటి గురువులను సన్మానించారు. విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ శేఖర్, డైరెక్టర్ శీలం వెంకటరెడి, తదితరులు ఉన్నారు.

కల్లూరురూరల్: చిన్నకోరుకొండిలోని జెడ్పీ పాఠశాల 2008–09 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 16 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అప్పటి గురువులను సన్మానించారు. గ్రామాభివృద్ధికి పాటు పడుతున్న రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ గుజ్జా చిన్నప్పుల దాస్, ఏఎస్సై కుమ్మరి రామారావులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

మహిళల హక్కులను కాపాడుకుందాం

కొణిజర్ల: దేశంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని మహిళలు సంఘటితమై అలాంటి చర్యలను తిప్పి కొట్టి తమ హక్కులను కాపాడుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ అన్నారు. మండలంలోని తనికెళ్లలో వినాయకుడి గుడి వద్ద, యాసా అనంతరామయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మలను సంఘం నాయకులు పరిశీలించి మహిళలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి విజయ, బలమాల సరోజిని, యాసా లక్ష్మి, గూడూరు సత్యవతి, బైరి మంగమ్మ, చిన్న స్వాతి, వెంకటరమణ, సత్యవతి, పద్మినీ తిలకం, యాసా తిలక్, యాసా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమణ

బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం ఎనిమిదో రోజు కావడంతో వెన్నముద్దల బతుకమ్మను పూజించారు. నువ్వులు, నెయ్యి కలిపి నైవేద్యం సమర్పించారు. – సాక్షి నెట్‌వర్క్


తల్లాడ: బతుకమ్మల వద్ద ఒకే రకమైన చీరల్లో..


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో..


సత్తుపల్లిరూరల్: అయ్యగారిపేటలో..

నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం

దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఆదివారం ఏడో రోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలుచోట్ల అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. – సాక్షి నెట్‌వర్క్


వైరారూరల్: కొండకొడిమలో..


మధిర: దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం


సత్తుపల్లిటౌన్: శ్రీవిశ్వజ్ఞాన పీఠంలో..


చింతకాని: మత్కేపల్లిలో..


ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో కుంకుమ పూజలు..


కొణిజర్ల: పెద్దగోపతిలో..


తల్లాడ: కోట మైసమ్మ ఆలయంలో..

బాధ్యతలు చేపట్టిన ఏఎంసీ చైర్మన్లు

వైరా చైర్మన్‌గా గంగారావు...

వైరా: వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొర్రా గంగారావు ఆదివారం ఉదయం పదవీ బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలనాగేశ్వరరావుల సమక్షంలో ఆయన చైర్మన్ సీటులో కూర్చుని మొదటి సంతకం చేశారు. బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, వెంకట నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, రాంపూడి రోశయ్య, పాల్గొన్నారు.


వైరా: గంగారావును అభినందిస్తున్న దుర్గా ప్రసాద్, నాయకులు

ఏన్కూరు చైర్మన్‌గా లచ్చిరాం నాయక్

ఏన్కూరు: ఏన్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాంనాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనకు పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు, మండల కాంగ్రెస్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, వేముల కృష్ణప్రసాదు, స్వర్ణ నరేందర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మత్కేపల్లి చైర్మన్‌గా వెంకటేశ్వరరావు

చింతకాని: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీకి చైర్మన్‌గా అంబటి వెంకటేశ్వరరావు బాధ్యతలను స్వీకరించారు. అదేవిధంగా వైస్‌చైర్మన్ పర్సగాని తిరుపతిరావుతో పాటు పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన అంబటి వెంకటేశ్వరరావుతో పాటు పాలకవర్గ సభ్యులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, తోటకూరి ప్రగతి, సట్టు వెంకటేశ్వర్లు, తూము కోటేశ్వరరావు, మార్కెటింగ్ జిల్లా అధికారి అబ్దుల్ అలీమ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అసిస్టెంట్ కార్యదర్శి ఆంజనేయులు, నేలకొండపల్లి మార్కెట్ కార్యదర్శి పంతుల నాయక్ పాల్గొన్నారు.


ఏన్కూరు: బాధ్యతలు స్వీకరిస్తున్న లచ్చిరాంనాయక్


చింతకాని: మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వెంకటేశ్వరరావు..